స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 14 । నవంబర్ । 2024 । పేజీలు : 17


## దీపోత్సవానికి ముస్తాబైన కోటగుళ్ళు



6 లో






# ఫ్రీ రైస్ @ నెట్ అమౌంట్

కిలో కు రూ.10 అందచేత

రేషన్ డీలర్ వద్దే

నగదు బదిలీ

బాహాటంగా పీడీఎస్

బియ్యం పక్క దారి

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 13, ఫ్రీ రైస్ డాట్ నెట్ అమౌంట్ గా ఉమ్మడి జిల్లాలో కొంత మంది డీలర్లు దళారులుగా మారి వ్యవహరిస్తున్నారు. కొందరు డిలర్లు దళారుల అవతారమెత్తారు. ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం అక్రమంగా నగదు బదిలీగా మారుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కొందరు డిలర్లు బియ్యం కోటాకు బదులుగా కిలో రూ. 10 చొప్పున లెక్క కట్టి మరి కార్డు మిగతా 2లో..

## విద్య, వైద్య రంగాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి




2 లో

అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి

జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

దిశ కమిటీ చైర్మన్ వరంగల్

ఎంపి డాక్టర్ కడియం కావ్య

వరంగల్ నగరం స్మార్ట్ సిటీ వైపు నడిచే

విధంగా అందరు భాగ్యస్వామ్యం కావాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల

ప్రత్యేక శ్రద్ధ చూపాలి

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## బీరప్ప దేవాలయంలో
# ప్రత్యేక పూజలు

కురుమ కులస్తుల అధ్వర్యంలో డోలు వాయుద్యాలతో

మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం

కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ

అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2 లో

## చలించి.. చేయూతను అందించి..

ఆపదలో ఆపన్న హస్తం అందించిన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మహాలక్ష్మి కుటుంబానికి

ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



8 లో



# బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

వరంగల్ ప్రతినిధి నవంబర్13 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా దేశాయిపేటలోని బీరప్ప దేవాలయం నవీకరణ అనంతరం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అటవీ,పర్యావరణ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. దేవాలయానికి చేరుకున్న మంత్రికి కురుమ కులస్తులు డోలు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేఖ బీరప్ప,అక్క మహంకాళి, పోషమ్మ,నాగమయ్య దేవతల విగ్రహావిష్కరణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు మంత్రి సురేఖకు వేదాశీర్వచనం అందించారు.ఆలయ నిర్వాహకులు మంత్రి సురేఖను సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఉత్పత్తి కులాల సంక్షేమం,ప్రగతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. సబ్బండ వర్గాల వికాసమే ధ్యేయంగా కార్యాచరణను అమలుచేస్తున్నదని తెలిపారు. దేవాలయాల్లో కనీస సౌకర్యా లకు ప్రాధాన్యతనిస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఆదరించేలా దేవాలయా లను తీర్చిదిద్దుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.కురుమ కులస్తుల కోరిక మేరకు దేశాయిపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపడుతానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భీరప్ప భక్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో తేడాలు రావొద్దు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



దేవరుప్పుల , నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య): బుధవారం, జిల్లాలోని కొడకండ్ల మండలంలోని కొడకండ్ల, ఏడునూతుల, నర్సింగపురం, కడగుట్ట తండా, పోలకొండ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ళ రిజిస్టర్ లను పరిశీలించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్ లు, టార్పాలిన్ లు, సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తూకంలో తేడాలు లేకుండా కొనుగోలు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అనంతరం అదే మండలం లోని నర్సింగపురం గ్రామ పరిధిలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, జాగ్రత్తగా నమోదు చేయాలని ఎన్యూమరేటర్ లకు సూచించారు. జిల్లా ప్రజలందరూ ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఈ సర్వేలో పూర్తి సమాచారంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రీ రైస్@ నెట్ అమౌంట్

మొదటి పేజీ తరువాయి..

దారులకు నగదు అందించడం గమనార్హం. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల వద్దే ఉచిత బియ్యం దందా బాహాటంగా కొనసాగుతుంది. తనిఖీలు చేయవలసిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినబడుతున్నాయి. కరోనా కాలం నుంచి ఆహార భద్రత కార్డుదారులకు ఉచిత బియ్యం పథకం కొనసాగుతూ వస్తోంది. అయితే ఉచిత బియ్యం పై అసక్తి లేని లబ్ది కుటుంబాలు కేవలం తమ కార్డు యాక్టివ్ గా ఉండేందుకు నెలసరి బియ్యం కోటాను తీసుకొని దళారులకు విక్రయిస్తూ వచ్చారు. తాజాగా డీలర్లే ఆ బియ్యం కొనుగోలుకు తెర లేపారు. పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నా పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడమే కాకుండా ప్రేక్షక పాత్ర పోషించడం విస్మయానికి గురి చేస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### రేషన్ డీలర్ల వద్దే నగదు బదిలీ...

ఉమ్మడి జిల్లా లో కొందరు సాక్షాత్తు రేషన్ డీలర్లే బియ్యం కోటా కు బదులుగా కిలో రూ. 10 చొప్పున లెక్క కట్టి మరి కార్డుదారులకు నగదు అందిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో బయోమెట్రిక్ అమలు కంటే ముందు రేషన్ డీలర్లు చేతివాటం ప్రదర్శించే వారు. లబ్దిదారులు తీసుకున్న బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకునే వారు. సంస్కరణలో భాగంగా ఈ పాస్ అమ లుతో లబ్దిదారుల బయోమెట్రిక్, ఐరిస్ , ఓటీపీ తప్పసరిగా తయారైంది. దీంతో డీలర్లు లబ్దిదారుల అమోదంతో చేతికి మట్టి అంటకుండా చేతి వాటానికి తెర లేపారు. ఈ పాస్ పై కార్డుదారుల బయోమెట్రిక్ తీసుకొని వారి వద్ద నుంచి బియ్యం తీసుకొని నగదు చెల్లిస్తున్నారు. అయితే ప్రభుత్వం పీడీఎస్ కిలో బియ్యం పంపిణికి 32.94 ఖర్చు చేస్తోంది. వాస్తవంగా కిలో బియ్యం ధర రూ. 31 పలుకుతుండగా దాని రవాణా, నిర్వహణ కు కలిపి అదనంగా రూ1.94 వ్యయమవుతోంది. లబ్దిదారులు మాత్రం తమ కోటా కింద అందిన బియ్యాన్ని చౌకగా కిలో 10 రూపాయలకు విక్రయించడం గమనార్హం. నిఘా పెట్టి అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విస్తృత తనిఖీలు చేసి రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా చూడాలని , దందాకు తెర లేపిన డీలర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# విద్య, వైద్య రంగాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి



హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: విద్య, వైద్య రంగాలలో సమూల మార్పులు తీసుక వచ్చి మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని దిశ కమిటీ చైర్మన్ వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాదాన్యత నిచ్చి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని వారిపై కొంత దృష్టి సారిస్తే ఇంకా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, ప్రతి రోజూ పాఠశాల కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని , వేరే ఏ కారణాల వల్ల పాఠశాలకి రాని (డ్రాప్ ఔట్స్) విద్యార్థుల వివరాలు సేకరించి అవగాహన కల్పించి విద్యార్థులు 100 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలి కోరారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే యస్.యస్.సి పరీక్షల్లో మంచి జి.పి.ఎ లతో అందరూ 100 శాతం ఫలితాలు వచ్చేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అదేశించారు. కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చే నిధుల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ఉన్న అన్ని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ చార్జెస్ ప్రకారం మెనూ అనుసరించి రుచికరమైన భోజనం , సమయానికి కాస్మోటిక్ చార్జెస్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెడికల్ హెల్త్ కాంప్లు నిర్వహించి వారి ఆరోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు ఉండాలని, చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా వాటి పై దోమల మందు పిచికారీ చేసేలా చర్యలు ఉండాలని అన్నారు.ప్రతి ఒక్క అనాథ పిల్లలను సంరక్షణ ముఖ్యం అని వారికి రాష్ట్రం నుండి వచ్చే సదుపాయాల కల్పించి, వారికి బాలిక బాలురు సదరం ద్వారా విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఉన్న ప్రతి ఒక్క కాలనీ లో ప్రతి రోజు పారిశుద్ధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. ప్రతి రోజు శానిటేషన్ తో పాటు వేరే ఇతర పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అని అన్నారు. రాష్ట్రం నుండి వచ్చే ప్రతి ఒక్క పైసా అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరం స్మార్ట్ సిటీ వైపు నడిచే విధంగా అందరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, ప్రతి రోజు పాఠశాల కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని , వేరే ఏ కారణాల వల్ల పాఠశాలకి రాని (డ్రాప్ ఔట్స్) విద్యార్థి వివరాలు సేకరించి అవగాహన కల్పించి విద్యార్థులు 100 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలని కోరారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే యస్.యస్.సి పరీక్షల్లో మంచి జి.పి.ఎ లతో అందరూ 100 శాతం ఫలితాలు వచ్చేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అదేశించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ కాజీపేట బట్టుపల్లి ఓ.ఆర్.ఆర్ పరిసర ప్రాంతాలలో వీధి దీపాలు లేవు అని ఎన్నో దరఖాస్తులు వస్తున్నాయి అని వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి అదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా లో ఉన్న అన్ని వైద్య ఆరోగ్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు, ప్రతి ఒక్క గర్భిణి స్త్రీలకు సమయానికి ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పాలు, గుడ్లు మొదలైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ, ఆశ సిబ్బంది కి ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చి నగరంతో పాటు అన్ని మండలాల్లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అవగాహన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వనీతానాజి వాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనల ప్రకారం

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

-అన్ని విభాగాలలో ఆర్ ఓ ఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి

-జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

-ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్13,మేజర్ న్యూస్(సూర్య): ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు.సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు.ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్హ్సు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి గారు 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డిఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

---

### విద్యార్థులు చదువుతో పాటు

## క్రీడల్లో రాణించాలి

### సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి



చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో నవంబర్ 14 బాలల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శారీరకంగా మానసికంగా క్రీడలు ఎంతో దోహదం చేస్తా యన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్ రెడ్డి, పీఈటీలు పొన్నం రమేష్, ఆరె రాజు, అల్లంనేని రవి, విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

---

# రైతు ఉద్యమ నేత ప్రొఫెసర్ యాదగిరాచార్యులుకు నివాళులు

వరంగల్ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) రైతాంగ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన ఆర్థిక, సామాజిక విశ్లేషకుడు కామ్రేడ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరాచార్యులు అని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. బుధవారం అబ్బనికుంటలోని రైతు సంఘ భవనంలో యాదగిరాచార్యులు సంతాప సభ తెలంగాన రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.సంతాప సభకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ గా ఉంటూనే పీడిత రైతుల సమస్యలపై నిరంతరం పోరాడాడని, రైతు ఆత్మ హత్యల పై పరిశోధన చేసి పుస్తకాలను రచించి రైతులకు అందచేసి రైతులను ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని చైతన్యవంతం చేశాడని ఉద్ఘాటించారు.మరో ముఖ్య అతిథి నున్న అప్పారావు మాట్లాడుతూ సాధారణ జీవితం కొనసాగిస్తూ, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సహాయం చేసేవాడని, పింగిలి కాలేజీ విద్యార్థులు స్వచ్ఛమయిన నీరు తాగేందుకై మంచి నీటి శుద్ధీకరణ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని కొనియాడారు. రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ యాదగిరాచార్యులు తెలంగాన రైతు సంఘం ముఖ్య సలహాదారులుగా పది సంవత్సరాలు సేవలు అందించారని, ఢిల్లి రైతాంగ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు సోమ రామ్మూర్తి,పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్,ఏ ఐ కే ఎఫ్ జిల్లా నాయకులు నగేష్,రైతు సంఘం ఉపాధ్యక్షులు ఊరటి హంసాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి సుధాకర్, కోశాధికారి చిర్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, మోకెడే పీరయ్య, సోమిడీ సాంభయ్య, నల్ల విజయ్, లడే మోహన్ రావు, గుండెకారి రాజేశ్వర్ రావు, బొల్లె ఎల్లయ్య, బర్పటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:దాన్యం కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారు లను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పౌర సరఫరాలు, సంస్థ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారు లు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశలో ఏర్పాటు చేయనున్న 169 కొనుగోలు కేంద్రాలను గురువారం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లుతో పాటు మాయిచ్చర్స్, తార్ఫాలిన్లు, తూకపు యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కేంద్రాలు రైతులు గుర్తించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు వేరువేరుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఎప్పటికప్పుడు ఓపిఎమ్మెస్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని శాతం వచ్చిన తరువాత నేరుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 17 శాతం తేమ ఉండాలని , పరిమితికి మించి ఉండకుండా అలాగే మట్టి, తాలు లేకుండా చూడాలని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి


**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి**

**అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ**

**గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 13 (మేజర్ న్యూస్): నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్



సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహ ణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజి లేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు జిల్లాలో 2173 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ పి.సంపత్ రావు, ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి బుగులోని జాతర ప్రారంభం

### కొలువుదీరనున్న వేంకటేశుడు

రేగొండ,నవంబర్13(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని తిరుమలగిరి శివారు కొండల్లో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి జాతరకు అంతా సిద్ధమైంది. ఏటా కార్తీక పౌర్ణమిని పురస్కించుకుని మహాపూజల నిర్వహణతో నేటి నుండి ప్రారంభం అయ్యే జాతర 18వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈరోజున స్వామి





వారిని అంగరంగా వైభవంగా ఊరేగించి, కొండ వద్దకు మేళతాళాలతో తీసుకెళ్లి సాయంత్రం గుట్ట కింద కళ్యాణం జరిపించును. ఆ తదుపరి నుండి స్వామి వారికి నిత్యపూజలు, దైవ దర్శనములు అలాగే భక్తులు మొక్కులు చెల్లించుకొనుట జరగును.ఉమ్మడి వరంగల్ జిల్లానుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు ప్రతి ఏటా జాతరకు లక్షల్లో వస్తుంటారు. దీంతో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: రహదారి ప్రమా దాలు నివారణకు ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బుధవా రం ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారు లు, పీఆర్, రవాణా,వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారుల తో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమా దాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడ్ వల్ల



రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు. ఈ సందర్భంగావ్ ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి



డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**'నవంబర్ 17న రెండు సెషన్స్,**

**18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ**

**'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**'వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న హన్మకొండ కలెక్టర్ పి ప్రావీణ్య**

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్ 3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు చైర్మన్ సూచించారు. గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల వివరాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో స్టోర్ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని చైర్మన్ సూచించారు.పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని చైర్మన్ సూచించారు.




పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి 3 నుంచి 4



పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని చైర్మన్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమించాలని,ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, సంబంధించిన జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



దేవరుప్పుల నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య): నేటి నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, జనగా మలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. 14వ తేదీన ఉదయం 10:30 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన సభ్యత నమోదు 16వ తేదీన ఇంటర్ నెట్ బుక్స్ పై వ్యాసరచన పోటీలు 17వ తేదీ ఆదివారం జనగామ రచయితల సంఘంచే కవి సమ్మేళన కార్యక్రమం 18వ తేదీన పర్యావరణం పచ్చదనంపై చిత్రలేఖనం 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు 20వ తేదీ ముగింపు సమావేశంలో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎం సుధీర్ కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వేగం పెంచాలి

**పత్తి కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రం, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, పత్తి పరిశ్రమ ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

బచ్చన్నపేట నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానం, ఫార్మ్ లలో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి, గ్రామ పరిధిలో 280 గృహాలున్నాయని, వీటిని రెండు ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఇద్దరు ఎన్యూమరేటర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 108 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, సర్వే ప్రక్రియలో మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు.తమ్మడపల్లి గ్రామా ము లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సన్న, దొడ్డు రకం ధాన్యం ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని? కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులు ఎక్కువ రోజుల వరకు వేచి చూడకుండా



తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, మిల్లుకు వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించారు. తేమ శాతానికి అనుగుణంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు.అనంతరం జిల్లాలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామ పరిధిలో గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతం, నాణ్యతను పాటించాలని, రైతులు, పత్తి కొనుగోళ్ళ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## చలించి.. చేయూతను అందించి..

### ఆపదలో ఆపన్న హస్తం అందించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ – కవితల కుమార్తె మహాలక్ష్మికి కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆపన్న హస్తం అందించి,ఆర్థిక చేయూతనిచ్చి మహాలక్ష్మికి ఎల్లవేళలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు .అనారోగ్యంతో ఆసుపత్రిపాలై చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్తోమత లేక ఆస్తులు అన్ని అమ్మి తన కూతురు ప్రాణా న్ని బ్రతికించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న ఆ కుటుంబ దీనగాధ ను భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకొని, చలించిపోయిన ఆయన వెంటనే హైదరాబాదులోని ఆసుపత్రికి వెళ్లి పాపను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వం చాటుకున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రె రమేష్ –కవితల కూతురు మహాలక్ష్మి లివర్ సంబంధిత వ్యాధితో హైదరాబాద్లో చికిత్స పొందుతున్న విషయం కాంగ్రెస్ నాయకులతో తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ,నాయకులతో కలిసి హైదరాబాదులో ఆసుపత్రికి వెళ్లి, మహ లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు అంతా కలిసి చందాల రూపకంగా జమ చేసిన 50 వేల రూపాయలతో పాటు ఎమ్మెల్యే 75000 కలిపి మొత్తం లక్ష ఇరవై ఐదు వేల రూపాయలను మహ లక్ష్మి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహాలక్ష్మికి ఇప్పటివరకు అయినా ఖర్చుల బిల్స్ సేకరించాలని వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి,సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాప ఆరోగ్యం కోలుకొని ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చేవారికి ఏమైనా అవసరం ఉంటే సహకరిస్తామని మహాలక్ష్మి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సత్యనారాయణరావు గారికి,టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం ,ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య,కోశాధికారి శాస్త్రాల కిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బండ రఘోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్ నాగరాజు



నర్సింహులపేట నవంబర్ 13 సూర్యా మేజర్ న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు, రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన తహసిల్దార్ నాగరాజు. మండలంలోని కౌసల్యాదేవిపల్లి ఆకేరు వాగులో రాత్రి జరిపిన దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుకతలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, అటెండర్స్ వి ఆర్ లు పాల్గొన్నారు.

# దీపోత్సవానికి ముస్తాబైన కోటగుళ్ళు

### రేపు కోటగుళ్లలో కార్తీక దీపోత్సవం

### పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి

### 11 వేల ప్రమిదలతో దీపోత్సవం

### భారీ ఏర్పాట్లు చేస్తున్న పరిరక్షణ కమిటీ

గణపురం (రూరల్) నవంబర్ 13 సూర్య మేజర్ న్యూస్ కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాలను





పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం నిర్వహించే కార్తీక దీపోత్సవ కార్యక్రమనికి ఆలయం ముస్తాబయింది. ఈ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుండగా 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో 11 వేల మట్టి ప్రమిదలతో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం గర్భాలయ ప్రాంగణాన్ని నీటితో శుద్ధి చేసిన అనంతరం ప్రమిదలను ఆలయంలోకి తరలించారు. 11వేల దీపాలను సుమారు రెండు క్వింటాళ్ల నూనెతో దీపోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

### ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించాలి

### కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు, గోదాములకు తరలించాలి

### నిర్ణీత సమయంలో ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

హనుమకొండ ప్రతినిధి ,నవంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, పత్తి పంట కొనుగోలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్ 1పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17 మరియు 18న జరిగే గ్రూప్ 3 పరీక్షలు పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ షీట్ల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించాలని సిఎస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా 7.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామని, మరో 5.6 లక్షల మెట్రిక్ టన్నుల దానం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం,ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు అంశాలను పరిశీలించాలని సీఎస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని, దొడ్డు వడ్లు కల్వకుండా చూడాలని అన్నారు. ధాన్యం డబ్బులు చెల్లింపులకు ఆలస్యం అవుతుందని ఫిర్యాదులు వస్తున్నాయని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, వివరాలు నమోదు చేసిన 48 గంటల వ్యవధిలో నగదు చెల్లించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సీ.సీ.ఐ. ద్వారా 76 వేల మెట్రిక్ టన్నులో పత్తి కొనుగోలు చేశామని చెప్పారు. ప్రస్తుత సీజన్ లో దాదాపు 25 లక్షల






మెట్రిక్ టన్నుల పంట వస్తుందని అంచనా ఉందని అన్నారు. జిన్నింగ్ మిల్లులతో ఉన్న సమస్య పూర్తయిందని, కలెక్టర్లు పత్తి పంట కొనుగోలు పై సైతం శ్రద్ధ వహించాలని, 300 పైగా పత్తి పంట కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ రాష్ట్రంలో ఇప్పటి వరకు 21 శాతం పూర్తి చేసామని తెలిపారు.నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు. సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, 5 లక్షల 36 వేల 395 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్ష హాల్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర పోలీస్ సిబ్బందిని చెకింగ్ కోసం అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని అన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరీక్ష కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, బెల్ ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డీసీపీ సలీమా, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర నార్త్ నాదేడ్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎలక్షన్ అబ్జర్వర్‌గా సోదా రామకృష్ణ

**ఆల్ ఇండియా సఫాయి ముద్దురు కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయ కార్యదర్శిగా, ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న సోదా రామకృష్ణ**

పరకాల రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్: మహారాష్ట్ర నార్త్ నాదేడ్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అబ్జర్వర్ గా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ముద్దు బిడ్డ సోదా రామకృష్ణ ను నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. సోదా రామకృష్ణ 9 సంవత్సరాల పాటు ఎమ్మార్పీఎస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా కొనసాగారు. ఉద్యమ నాయకుడు ,మాదిగ కులాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు సోదా రామకృష్ణ. కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతు న్నారు. అదే కాకుండా ఆల్ ఇండియా సఫాయి ముద్దురు కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలం చేపడుతూ పరకాల పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి పరకాల ను సుందరి కరణంగా తీర్చి దిద్దిన నాయకుడు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గా , హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉన్నతమైన బాధ్యతలు చేపడుతూ మంచి నాయకుడిగా గుర్తింపు పొందిన సోదా రామకృష్ణ ను మహారాష్ట్ర నార్త్ నాదేడ్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎలక్షన్ అబ్జర్వర్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోదా రామకృష్ణను నియమించడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సోదా అభిమానులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సోదా రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.








# రాంపురం ఇసుక ర్యాంపును బంద్ చేయాలి: రైతులు

**లారీలతో పెను ప్రమాదం పొంచి ఉంది**

**వ్యవసాయ సీజన్ అయ్యేంతవరకు ర్యాంపును నిలుపుదల చేయాలి**

వాజేడు నవంబర్ 13 మేజర్ న్యూస్ . ములుగు జిల్లా వాజేడు మండలం లోని రాంపురం ఇసుక క్వారీ లో అక్రమాలు జరుగుతున్నాయని బహిరంగం గానే చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా రాంపురం వచ్చే ఇసుక లారీల కు మిర్చి తోటల మధ్య రహదారి ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల మిర్చి రైతులు సుమారు 2000 ఎకరాలపైగా పంట లారీల వల్ల దుమ్ము దూళితో తెగులు సోకుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏ అధికారికి చెప్పిన పట్టించుకోవడంలేదని సదరు కాంట్రాక్టర్ అయితే మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మేము బంద్ చేసే ప్రసక్తే లేదు అంటూ రైతులపై వాగ్వాగ్దానికి దిగినట్లు సమాచారం అంతేకాకుండా పోలీసు కేసు నమోదు చేస్తామంటూ రైతులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్ల కృష్ణారెడ్డి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్య పరిష్కరించే విధంగా రోడ్డుపై కూర్చొని ఇసుక లారీలను నిలుపుదల చేయాలని కోరుతూ రోడ్డు పై బైఠాయించారు. అంతేకాకుండా జీరో తందా కొనసాగిస్తున్నారని తెల్లవారుజాము నుంచి 30 నుంచి 40 లారీలు ప్రతిరోజు లోడింగ్ చేసుకుని వెళుతున్నాయని అవి ఏంటని ప్రశ్నించిన వారిపై పోలీసు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరిస్తున్నారని



ప్రతి లారీకి రెండు నుంచి మూడు బకెట్లు అదనంగా వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి దండి కొడుతున్నారని వారిపై కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సీజన్ అయిపోయే వరకు రాంపురం వారిని పూర్తిగా బంధు చేయించాలని లేనిపక్షంలో చుట్టుపక్కల సుమారు




వెయ్యి మంది రైతులు ప్రాణాలకు లారీలతో ముప్పు ఉందని ఆయన అన్నారు ఈ విషయంపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల కృష్ణారెడ్డి బుల్లెబాబు అల్లి సూరిబాబు మరియు రైతులు పాల్గొన్నారు

# గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**టిజిపిఎస్సి కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కార్యదర్శి నికోలస్**

భూపాలపల్లి రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య :ఈ నెల 17, 18 తేదీల్లో టిజిపిఎస్సి నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని టిజిపిఎస్సి కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కార్యదర్శి నికోలస్ తెలిపారు. గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై బుధవారం టిజిపిఎస్సి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి, ప్రాంతీయ కో ఆర్డినెటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14001 పరీక్షా మాకేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 5 లక్షల 36 వేల మందికి పైగా అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం12.30 గంటల వరకు పేపర్ 1 ఉంటుందని, పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేయాలని తెలిపారు. అభ్యర్థులను 8.30 గంటల నుండే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి





స్తారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏర్పాట్లుపై జిల్లా కో ఆర్డినేటర్, నోడల్ అధికారితో టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో




ప్రశాంతంగా పరీక్ష జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి హాజరయ్యారు. జిల్లాలో పరీక్ష నిర్వహణకు 17 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 3707 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరీక్షల ప్రాంతీయ కో ఆర్డినేటర్ వెంకన్న, పోలీస్ నోడల్ అధికారి బోనాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

---




### గ్రూప్ -3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**టిజిపిఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి**

**వీడియో కన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ,**

**డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ అర్బన్, నవంబర్ 13, సూర్య న్యూస్ , గ్రూప్ -3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టిజిపిఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ కార్యాలయం నుండి టిజిపిఎస్సీ చైర్మన్ ఎం. మహేం దర్ రెడ్డి నవంబర్ 17,18వ తేదిల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్ష ఏర్పాట్ల పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ , డిసిపి రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిపిఎస్సీ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో సీసీ కెమె రాలను , బయోమెట్రిక్ అటెండెన్స్ , పోలీస్ బందోబస్తు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్ష కేంద్రానికి 3 కిలో మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలన్నారు. కుర్చీలు, బెంచీ లు , తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయా లని , పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టిసి బస్సులు సరిపడా అందుబాటులో ఉండేలా చర్య లు తీసు కోవాలని తెలిపారు . మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటివి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓ గోపి రామ్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి**

**వివిధ స్థాయి అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ**

**గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్**

వరంగల్ ప్రతినిధి నవంబర్13 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్17,18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టం చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని,ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు.త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్,పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి,



కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు.స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు,వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు.పరీక్షా విధుల సిబ్బంది,అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్,రూట్ అధికారి,ఫ్లయింగ్ స్క్వాడ్,శాఖాధికారి,చీఫ్ సూపరింటెండెంట్,ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా నుండి 11232 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని,అందుకు గాను జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఇంచార్జీ విజయలక్ష్మి రావు,కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## బోజేర్వు జిపిని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారిని కల్పన



చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని బోజేర్వు గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారిని కల్పన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్నులు, నల్లా పన్నులను విధిగా వసూలు చేయాలని సూచించారు. అలాగే పారిశుధ్య పనుల పై దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు. అలాగే గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత.. సొసైటీ చైర్మన్ లింగమూర్తి



పరకాల రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్: నడి కూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన జైనోద్దీన్. మాదారం సింగల్ విండో సొసైటీలో పంట సాగు రుణం తీసుకోవడం జరిగింది. జైనోద్దీన్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి భార్య మహమ్మద్ చోటిమా కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు బుధవారం సొసైటీ కార్యాలయంలో మాదారం సొసైటీ చైర్మన్ లింగమూర్తి అందజేయడం జరిగింది. మాదారం సొసైటీ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి పంట సాగు రుణం పొందిన ప్రతి ఒక్క రైతన్న ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులను సొసైటీ చైర్మన్ లింగమూర్తి. తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంఘం కార్యదర్శి రాజేందర్. సిబ్బంది నవీన్. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పై దాడి అమానుషం



చిట్యాల, నవంబర్ 13, మేజర్ న్యూస్: ప్రజా భిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి అమా నుషమని ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మల్లయ్య మా ట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ భూ సేకరణ పై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ లపై గ్రామస్తులు దాడులు చేయడం జరిగిందని చెప్పారు. అభిప్రాయాలను సేకరిస్తుండగా దురుద్దేశ పూర్వకంగా కొంత మంది దాడులకు పాల్పడినట్లు జిల్లా మెజిస్ట్రేట్ అయిన కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులు సిబ్బంది పై రాళ్ళతో కర్రలతో దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వమే చూడాలని అన్నారు. ఆయన వెంట జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

### రూ. 13 వేల నగదు, 52 పేక ముక్కలు, 3 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం

### చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి

చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): పేకాట రాయుళ్లను ఆరుగురిని అరెస్టు చేసినట్లు చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి బుధవారం తెలిపారు. మండలంలోని మగ్ధుంపురం గ్రామానికి చెందిన పెండ్యాల విజయ్, తూటి రాజు, బోళ్ల రవికుమార్, బోళ్ల చేరాలు, మహమ్మద్ ఫకీర్, ముత్యం వీరస్వామిలు ఆరుగురు కలిసి గ్రామ శివారులోని స్మశాన వాటిక ప్రాంతంలో పేకాట ఆడుతుండగా నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు పేకాట స్థావరం పై పోలీసులతో కలిసి దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద రూ.13 వేల నగదు, 52 పేక ముక్కలు, 3 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఆరుగురు పేకాటరాయుళ్లను బుధవారం నర్సంపేట కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్, సురేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## కాళోజీ వర్ధంతి వేడుకలు

చిట్యాల, నవంబర్ 13 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆదర్శ కళాశాలలో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్, నీలం రవీందర్ కాళోజి చిత్ర పటానికి పూల మాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తి దాతగా హక్కుల కార్యకర్తగా బడుగు బలహీన వర్గాల బాధలను విముక్తి చేయడానికి తమ కళన్ని ఎక్కుపెట్టిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, ఆయేషా, సమీరా, శివ వీరప్రసాద్, ఎండి కలీంపాషా, శ్రీకాంత్, రామస్వామి, భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, సాగర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



చిట్యాల, నవంబర్ 13 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన మృతుని కుటుంబాన్ని బుధవారం బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం ఉపాధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్ పరామర్శించారు మండల కేంద్రానికి చెందిన కోడెల నర్సయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ వైస్ ఛైర్మెన్ నాగపురి రాజమౌళి గౌడ్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

### నిర్మాణపరంగా మాదిగ ప్రజలు సంఘటితం కావాలి

### ఎంఎస్ పి జాతీయనేత మందకుమార్ మాదిగ

చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఎస్ పి జాతీయనేత మందకుమార్ మాదిగ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో తడుగుల విజయ్ మాదిగ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80 శాతం పైగా మాలలకే చెందాయని అన్నారు.రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరిలో ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీని నిలిపివేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణనువర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదని ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.అలాగే నవంబర్ 16 న మంద కృష్ణ మాదిగ మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమవుతుందని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు కొనసాగుతుందని డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బొమ్మెర రవీందర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మాదాసి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రాజశేఖర్,కార్యదర్శి లేదెళ్ల హరీష్ మాదిగ ,ఉపాధ్యక్షులుగా జన్ను రవి,కార్యదర్శులుగా గద్దల ప్రశాంత్, రంజిత్, ఎంఎస్ పి మండల అధ్యక్షులుగా పుటికల ప్రభాకర్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధిబొర్ర భిక్షపతి మాదిగ, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులుబిర్రు మహేందర్ మాదిగ,జిల్లా అధ్యక్షులుదళిత రత్న కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బొయిని నారాయణ జాంభవ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మేకల సదానందం, కొమురయ్య వీరేష్, దండోరా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం కు కృషి చేయాలి



### బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం
### ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళుబుచ్చయ్య
### బీజేపీ బూత్ కమిటీ ల కార్యశాల శిక్షణ

తాడ్వాయి నవంబర్ 13మేజర్ న్యూస్ సూర్య: బిజెపి పార్టీ బలోపేతం నాకు ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని ఏపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం రాష్ట్ర కార్యవర్గ నాయకులు పళ్ళ బుచ్చయ్యలు అన్నారు. బుధవారం బీజేపీ తాడ్వాయి బూత్ కమిటీ ల కార్యశాల శిక్షణ మండల సభ్యత్వ ప్రముఖ్ డ్యాగల సలేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,మండల ఇంచార్జ్ ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ బిజెపి సంస్థ గత ఎన్నికల ను బూత్ స్థాయి లో క్రియాశీలకంగా ఉన్న వారిని బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అనంతరం మండల కమిటీ ఎన్నిక జిల్లా స్థాయి ఎన్నిక రాష్ట్రస్థాయి ఎన్నిక కేంద్ర స్థాయి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నూతనంగా వచ్చిన తాహసిల్దార్ గిరిబాబును బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు భర్తపురం నరేష్, శ్రీమంతుల రవీంద్ర చారి, అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా కార్యదర్శి మేడిశెట్టి ఓమ్రా,కొత్త సురేందర్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగ హన్మంత రెడ్డి,జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన సురేందర్,గడ్డం వెంకటేశ్వర్లు,మోరే నాగేశ్వర్ ఆలం శ్రీను ఎరుకల శ్రీనివాస్,చెవుగాని రఘు, వర్దెల్లి వెంకన్న ఇర్ప మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## లేదళ్లలో ఉచిత ఆరోగ్య శిబిరంలో ఉచిత మందుల పంపిణీ



దామెర సూర్య(మేజర్ న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ వారి మొబైల్ మెడికేర్ యూనిట్ ప్రాజెక్ట్ క్రింద బుధవారం లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి ఇందులో 102మందికి ఉచితంగా మందులు అందించటం జరిగిందనితెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె.కిషన్ రావు,డా. మొహమ్మద్ తయార్ మసూద్,రెడ్ క్రాస్ సిబ్బంది,గుల్లెపెల్లి శివకుమార్ గంగాధర్, శ్రీకాంత్,నర్సింహాచారి, పోశాలు,సుమంత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంధన్ హాస్పిటల్ పై ఐఎంఏకు ఫిర్యాదు

### ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు



హనుమకొండ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): బంధన్ హాస్పిటల్ లో తనకు జరిగిన అన్యాయంపై బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాళిప్రసాద్ కు బాధితుడు జర్నలిస్టు కృష్ణ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూలంగా స్పందించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళిప్రసాద్ మాట్లాడుతూబాధితుడు ఇచ్చిన బంధన్ హాస్పిటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో చర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం ఇచ్చే సమయంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ

కమలాపూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు ఒకటో తేదీన ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండే అని, వర్గీకరణకు సంబంధించి సానుకూలమైన తీర్పును ప్రకటించిందని, అట్టి న్యాయస్థానం తీర్పును గౌరవించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిండు అసెంబ్లీ సభలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏబిసిడి వర్గీకరణ దానికి చట్టబద్ధత కల్పించే విషయమై ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, దానిని అమలు చేస్తుందని, అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ





చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని, కానీ ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచిపోయిందని అయినా కూడా ఇంతవరకు ఎస్సీ వర్గీకరణ విషయమై నోరు మెదపడం లేదని, దీనిని బట్టి చూస్తే మాదిగ జాతిపై రేవంత్ రెడ్డి సర్కార్ కు చిత్తశుద్ధి లేదని తెలుస్తుందని, మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, మాదిగల ఓట్ల కోసమే ఎస్సీ వర్గీకరణ విషయం బయటకు తీస్తున్నారని, ఓట్లు వేయించుకున్న తర్వాత అసలు వర్గీకరణ విషయమే పట్టించుకోవడంలేదని, మాదిగల పై ఈ ప్రభుత్వం కపట ప్రేమ ప్రదర్శిస్తుందని విమర్శించారు. రాబోయే రోజులలో ఎమ్మార్పీఎస్ నీ గ్రామ గ్రామాన పునర్నిర్మాణం చేసి బలోపేతం చేస్తామని, మాదిగల అందరిని ఏకతాటిపైకి తెచ్చి వారిలో చైతన్యం నింపి వారి హక్కుల కోసం బలంగా పోరాడేలా తయారు చేస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ విషయమై రేవంత్ రెడ్డి సర్కారు పై యుద్ధం ప్రకటించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, లక్షలాది మంది మాదిగల తో హైదరాబాద్ లో ధర్మ యుద్ధ మహాసభను నిర్వహిస్తామని, తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి ఎస్సీ వర్గీకరణ చేపట్టి, దానిని అమలు చేసే వరకు ఉద్యమాలను తీవ్రతరం చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశ అనంతరం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కమలాపూర్ మండల నూతన కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ముత్యాల రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇనుముల చంద్రమౌళి మాదిగ, ఉపాధ్యక్షులుగా చెరిపెల్లి ఉపేందర్ మాదిగ, ఇసంపెల్లి రమేష్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులుగా కుమ్మరి రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజమల్లు మాదిగ, అధికార ప్రతినిధి అంబటి భూమయ్య మాదిగ లను నియమించారు.



# పుస్తకము తల్లి లాంటింది

## డిఐఈవో జితేందర్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, నవంబర్13,మేజర్ న్యూస్(సూర్య):పుస్తకం తల్లి లాంటిదని విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి జితేందర్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని శివునిపల్లి గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కలశాలను ప్రార్ధన సమయంలో బుధవారం ఉదయం డిఐఈవో సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు స్టడీ అవర్స్ లో బాగంగా ఉదయం 9 గంటలకె కలశాలకు రావాలని తెలిపారు.ఆ తరువాత ఆన్ ద జాబ్ ట్రైనింగులో బాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో,విద్యుత్తు సబ్ స్టేషన్ లో ట్రాన్సార్మర్ వైన్డింగ్,కంప్యూటర్ గ్రాఫిక్స్,ఫ్లెక్సీ ప్రింటింగులలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.కమలాకర్,అధ్యాపకులు సౌభాగ్య లక్ష్మీ, థామస్, సౌందర్య, స్రవంతి, గౌతమి, కరుణాకర్ నిఖత్ భేగం, సాంబయ్య, రమేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా క్షేమాపన చెప్పాలి

## అహంకరపూ మాటలు మానుకోవాలి

## మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర



తాడ్వాయి నవంబర్ 13మేజర్ న్యూస్ సూర్య: మాజీ జెడ్పీ చైర్మన్ నాగజ్యోతి వెంటనే క్షమాపణ చెప్పాలని అహంకారం మాటలను తగ్గించుకోవాలని మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ గత పదేళ్ళలో వరదలకు గుర్రైన బ్రిడ్జి లు, రోడ్లు, భవనాలు ప్రజల బాగోగులు పట్టించుకోలేదు విద్యార్థులను గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు చేసి ప్రజలను సోమరిపోతులను చేసి 100 సంవత్సరాల విద్వంసం సృష్టించి రాష్ట్రాన్ని అప్పులా ఊబిలోకి నెట్టి లక్షల కోట్ల రూపాయలు వెనకేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 10 నెలల కాలంలో అభివృద్ధి అంటే 11 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు 20వేల పోలీస్ ఉద్యోగాలు అన్ని శాఖలలో ఏ ఈ ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని సీతక్క కాలి గోటికి సరిపోవు నాగజ్యోతీ సీతక్క మంత్రి అయిన వెంటనే కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. త్వరలోనే కొండాయి బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితదని సీతక్క గురించి తప్పుగా మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామని సీతక్క చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూస్తుంటే బి ఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడం లేదు అని అయన హెచ్చరించారు.

## అఖిల భారత సహకార వారోత్సవాలను

# విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేది వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సహకార శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం గా నిర్వహించాలని క్లస్టర్, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు .ఈ సంవత్సరం 'వికసిత భారత్' నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర అనే అంశంపై వారోత్సవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారులు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా కానుకలు

## అందజేసిన కార్పొరేటర్



గీసుగొండ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని పలు వివాహ నూతన గృహ ప్రవేశ శుభకార్యాలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపి,నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ.అర్.యస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అతి పేద్ద...చేప...!

## గాలానికి చిక్కిన 10 కిలోల వాలుగ...



నెక్కొండ నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): అతి పేద్ద చేప గాలానికి చిక్కింది. మండలంలోని చంద్రుగొండ గ్రామ శివారు వట్టె వాగులో బుధవారం ఓ యువకుడు గాలం వేసి చేపలు పడుతున్నాడు. గాలానికి 10 కిలోల వాలుగ చేప పడింది.ఈ అతిపెద్ద వాలుగ చేపను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



టేకుమట్ల నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:పరకాల పట్టణంలో ఎంఎన్ రావు గార్డెన్ లో టేకుమట్ల మండలం. రాఘవపూర్ గ్రామానికి చెందిన బొమ్మిదేని.లక్ష్మీ శ్రీనివాస్ ల కూతురు సంధ్యారాణి అజయ్ ల. వివాహ వేడుకలకు టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానంద.మండల నాయకులు బండ రఘోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మొగిలి మహేష్,భాష వేణి సత్తయ్య, మొగిలి అశోక్,తౌగరి రాజయ్య,ర్యాకల మహేందర్,బాల్ల సదయ్య తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ని

## సన్మానించిన యువజన కాంగ్రెస్ నేతలు



కమలాపూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం అయిన తౌటం ఝాన్సీ రాణి - రవీందర్ ను మండల యువజన కాంగ్రెస్ నేతలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టకాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందనడానికి మార్కెట్ కమిటీ నియామకమే ఉదాహరణ అని అన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్ పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత ముగ్గురి అరెస్ట్



ఆత్మకూర్ : నవంబర్ 13,(సూర్య న్యూస్): అక్రమంగా గుట్టు చప్పుడు కాకుండా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు వాహనాన్ని చూసి వేగంగా వెళుతున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని పట్టుకొని తనిఖీలు నిర్వహించగా 60 ప్లాస్టిక్ సంచుల్లో రేషన్ బియ్యం ఉన్నాయి. వాటి విలువ 69,000 ఉంటుందని సీఐ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు పురాణం రమేష్ ,కరుణాకర్, సునీల్ లను అరెస్టు చేసి వాహనాన్ని, రేషన్ బియ్యం సీజ్ రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు సంతోష్ కుమార్ తెలిపారు.



## గ్రామాలలో కుల గణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

**వరంగల్ జిల్లా పంచాయతీ అధికారిని కల్పన**

**జిల్లా పశువైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**

**గ్రామాల్లో కొనసాగుతున్న ఇంటింటి సర్వే పరిశీలన**

చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన ఇంటింటి సర్వేను గ్రామాలలో పారదర్శకంగా చేపట్టాలని వరంగల్ జిల్లా పంచాయతీ అధికారిని కల్పన, జిల్లా పశువైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణలు అన్నారు. బుధవారం జిల్లా పంచాయతీ అధికారిని కల్పన మండలంలోని అమృతండా, బోజేర్వు, 16 చింతల తండా, చెరువు కొమ్ము తండా, జిల్లా పశు వైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ తిమ్మరాయిని పహాడ్, గొల్లపల్లి, గొల్లభామ తండా, సూర్యాపేట తండా, అమీనాబాద్ గ్రామాలను సందర్శించి ఇంటింటికి చేపడుతున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వేను చేపట్టాలన్నారు. ఇంటింటి సర్వే విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు, సిబ్బందికి గ్రామాలలోని ప్రజలు సహకరించాలని వారు కోరారు. అలాగే ఎన్యురేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి

**బిజెపి రాష్ట్రనాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు**

స్టేషన్ ఘనపూర్, నవంబర్13,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ అసమర్థ పాలనను అంత మొందించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ బీజేపీ మండలాధ్యక్షుడు సట్ల వెంకట రమణ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని పెరుమాండ్ల వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను తుంగలోతొక్కి మహారాష్ట్ర ఎన్నికలకోసం కాంగ్రెస్ అధిష్టానానికీ సూట్ కేసులు మోస్తున్నాడని ఎద్దేవా చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వారాలు గడిచిన కొనకపోవడంపై మండిపడ్డారు. బోనస్లు ఇస్తానని మొహంచాటేసి కౌలు రైతులకు ఇచ్చిన మాటను దాటేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఆరు హామీల పేరుతో వంచించాడని విమర్శించారు. ఇంటింటి సర్వేపేరుతో ప్రజల వ్యక్తిగత సమాచారం రాబట్టుకుని వెన్నుపోటు పొడవడానికి సిద్ధమయ్యాడని కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు.రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొందపెట్టడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల అద్యక్షుడు గంటె ఉపేందర్ , ప్రధానకార్యదర్శి గోనెల శ్రీనివాస్



, పొన్నం కుమార్ , సారయ్య, బీజేపీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతి ట్రేడర్స్ పై ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలి

**సూర్య దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందన**

నర్సింహులపేట నవంబర్ 13 సూర్య మేజర్ న్యూస్. భారతి ట్రేడర్స్ పై ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలి అని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందన.సూర్య మేజర్ న్యూస్ దిన పత్రికలో వచ్చిన వార్త భారతి ట్రేడర్స్ పై ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలి కి వివరణ : రైతుల నుండి ఎటువంటి బేరుకులు విత్తనాల పై ఇప్పటి వరకు ఎటువంటి పిర్యాదు అందలేదు. దిన పత్రికలో వార్త వచ్చిన పిదాప సంబంధిత రైతులతో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.మన నరసింహుల పేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో సంబంధిత రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది. దానిలో



భారతి ట్రేడర్స్ పై ప్రభుత్వం అధికారులు చర్య తీసుకోవాలి

జైశ్రీరామ్ వరి విత్తనాలలో కల్తీ

కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి



భాగంగా కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రెండు ఎకరాలను గాను జై శ్రీ రామ్ రకం 2 బాగ్స్ మరియు గొడిశాల పుల్లయ్య రెండు ఎకరాలకు 2 బాగ్స్ (ఒక్కటి 10 కేజీలు)లు వేయడం జరిగింది. ఎటువంటి సంఘటనలు వచ్చిన వెంటనే సంబంధిత విత్తన ప్యాకెట్స్, విత్తన బిల్లు తో వ్యవసాయ శాఖ ను సంప్రదించాలని అవగాహనా కల్పించాము. ఇది వరి పంట దిగుబడి చేతికి వచ్చే సమయం కావడం తో బేరుకులు గుర్తించడం సమస్యగా ఉంది. కాబట్టి వారి నుండి పిర్యాదు అందిన వెంటనే పంట నాణ్యత ను క్షేత్రస్థాయిలో విచారణ కొరకు ఉన్నాతధికారులకు పిర్యాదు సమర్పిస్తారని తెలుపుతున్నాను. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయధికారి జి. వినయ్ కుమార్. వ్యవసాయ విస్తరణ అధికారియం. విష్ణు మరియు భాధిత రైతులు పాల్గొన్నారు.

# బిజెపి సంస్థాగత ఎన్నికల పర్వాన్ని విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

చెన్నారావుపేట నవంబర్ 13 (సూర్య మేజర్ న్యూస్): బిజెపి సంస్థాగత ఎన్నికల పర్వం -2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 కార్యక్రమంపై మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు అందరం కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించామన్నారు. అదే ఉత్సాహం తో ముందు జరగబోయే భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 కార్యక్రమాన్ని విజయవతంగా నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకోవాలన్నారు. మండలంలో 75 శాతం బూత్ లలో కనీసం 100 సభ్యత్వాలు చేస్తే సంస్థాగత ఎన్నికల పర్వం కు చెన్నారావుపేట మండలం అర్హత సాధిస్తుందన్నారు. కావున మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి సంస్థాగత ఎన్నికల పర్వం కు చెన్నారావుపేట మండలం అర్హత సాధించే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల జిల్లా సహాధికారి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, మండల ఎన్నికల ఇంచార్జ్ తడుక అశోక్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా ఎస్టి మోర్చ



అధ్యక్షులు బానోత్ వీరన్న, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల సోషల్ మీడియా ఇన్చార్జి కీసరి సాంబరాజు, మండల నాయకులు దామెరుప్పుల శేఖర్, బాణోత్ వీరమ్మ, కంధాల చంద్రమౌళి, మురహరి విజయ్, కొండ్లె లక్మినారాయణ, కాటి హరీష్, భూక్య లచ్చ, శ్రీనాథ్, రోహిత్, పడిదం హరికృష్ణ, సీనియర్ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలి




**టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘు శ్రీనివాస్**

**టిపిటిఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక**

నెల్లికుదురునవంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) అన్ని పాఠశాలలను ఒకే ప్రాంగణంలో కాకుండాకుల మతాలకు అతీతంగాఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టిచర్స్ ఫెడరేషన్ జిల్లాకార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలకేంద్రం లోఏర్పాటుచేసిన సమావేశంలోసంఘు శ్రీనివాస్, కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లాకమిటీ ఎన్నికలనుఆదివారం నిర్వహించగా మండలానికి చెందిన ఉపాధ్యాయులు సంఘు శ్రీనివాస్ నిజిల్లా కార్యదర్శిగా,కే వెంకటేశ్వర్లు నిజిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగాఎన్నుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరిస్తామని,పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను చెల్లిస్తామని ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డిఏలను చెల్లిస్తామని ఒకటి అని మాత్రమే ప్రకటించి ఉపాధ్యాయఉద్యోగులను మభ్యపెట్టారని అన్నారు.వివిధ పాఠశాలలనుఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వంఅన్ని పాఠశాలలను ఒకే ప్రాంగణంలో కాకుండా కుల మతాలకు అతీతంగాఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు.విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు టై బెల్ట్ పంపిణీ



డోర్నకల్ నవంబర్ 13: మేజర్ న్యూస్ (సూర్య)ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండి నర్సింహా రావు అన్నారు.డోర్నకల్ మండలం అమ్మపాలెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్.యం శ్రీలక్ష్మి తన సోంత ఖర్చులతో 50 మంది విద్యార్థులకు టై బెల్ట్ సమకుర్చి విద్యార్థులకు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్లంలో విద్యాభోదన,అదనపు తరగతి గదుల నిర్మాణం,నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం, మధ్యాహ్నంభోజనం,నోటు పుస్తకాల పంపిణీ, కంప్యూటర్,డిజిటల్ క్లాస్ రూం విద్యాభోదనలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్కారు బడుల్లో చదివేది పేద విద్యార్థులే కాబట్టి వారికి సహాయం అందించాడానికి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.పేద విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సర్కారు బడిలోని పిల్లల విద్యను ప్రోత్సహించడానికి టై,బెల్ట్ పంపిణీ చేస్తూన్న దాత టీచర్ శ్రీలక్ష్మి ని అభినందించారు. టీచర్లు శోభరాణి, వీరన్న, త్రివేణి, అంగన్వాడీ టీచర్లు ఉమ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐస్క్రీనింగ్

తొర్రూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మండలంలోని గుర్తురు మరియు అమ్మపురం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐస్క్రీనింగ్.క్యాంపు. చైర్మన్ లయన్ మున్నూరు కోటయ్య గారి ఆధ్వర్యంలో ఐస్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది.62 మంది వృద్ధులను పరీక్షించగా 16 మందికి కేటరాక్ట్ సర్జరీ అవసరమని నిర్ధారించబడినది వీరిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి ఉచితంగా మందులు అద్దాలు ఇప్పించి తీసుకురావడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి డి జీ లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు మరియు తమ్మెర వీరభద్ర రావు పాల్గొన్నారు.తమ గ్రామానికి వచ్చి మమ్ములను పరీక్షించి



ఉచితంగా ఆపరేషన్ చేయిస్తున్నందుకు గ్రామస్తులు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారిని అభినందించారు.

## ప్రతి ఒక్కరూ బీజేపీలో సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**మండల నాయకులు తోట రమేష్**



నెల్లికుదురు డిసెంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని మండల నాయకులు తోట రమేష్అన్నారు.బుధవారం మండలంలోని ఆలేరు గ్రామంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకోవాలని మండల నాయకులుతోట రమేష్ ఆధ్వర్యంలో ప్రచారంనిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూఒకే ఒక్కరు పాలు పంచుకోవాలనిఅన్నారు. బిజెపిపార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానంఉందనిసభ్యత్వ నమోదులో వారు కూడా పాలుపంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు రాసయాకిరెడ్డి,గ్రామ నాయకులునారాయణ,మనోజ్,రాజాగౌడ్ పాల్గొన్నారు.

# కందికొండ జాతరలో భక్తులకు వైద్యసేవలు




**అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**

**జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మురళిధరరావు**


కురవి, నవంబర్.13 మేజర్ న్యూస్ (సూర్య):నవంబర్ 15వ తేదీ న కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే కందికొండ లక్ష్మీనర్సింహస్వామి జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తు లకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధరరావుపేర్కొన్నారు.బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి ఆయన కందికొండ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మురళీధరరావు మాట్లాడుతూ కందికొండ జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన అన్నారు.ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు జాతర ముగిసే సమయం వరకు వైద్యపరమైన సేవలు అందించాలని, అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతరలో సేవలు నిర్వహించుటకు నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసి వైద్యాధికారులను మరియు పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయుటలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ , పల్లె దవాఖాన వైద్యాధికారులు, కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ ప్రధాతలు కురవి పోలీసులు









**రెండు లారీల పరస్పరం ఢీ**
**లారీ క్యాబిన్ లో ఇరుక్కున్న ఇరు డ్రైవర్లు.**
**కురవి ఎస్ ఐ సతీష్ ఆధ్వర్యంలో రెస్క్యు ఆపరేషన్**
**క్షతగాత్రులను కాపాడేందుకు**
**నాలుగు గంటలపాటు చెమటోడ్చిన**
**కురవి పోలిస్ సిబ్బంది**
**గోల్డెన్ అవర్ లో స్పందించిన**
**కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్**
**తీవ్రగాయాలతో నరక వేదన**
**అనుభవిస్తున్న డ్రైవర్లకు విముక్తి**

కురవి ,నవంబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య):కురవి పోలీసులు ప్రమాదవశాత్తు గాయపడిన ఇద్దరు డ్రైవర్ల ప్రాణాలు కాపాడి ప్రాణ ప్రధాతలుగా నిలిచారు.వివరాల్లోకి వళితే రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మహబుబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిలో మంగళ వారం రాత్రి పదిగంటల సమయంలో అనంతారం కొత్తూరు సమీపంలో చోటుచేసు కుంది.రెండు లారీల క్యాబిన్లో ఇరు డ్రైవర్లు తీవ్రగాయాలతో ఇరుక్కొని పోయారు.సమాచారం అందుకున్న కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.తీవ్రగాయాలపాలైన బాదితులకు క్యాబిన్లలోనే ప్రథమచికిత్సనందిస్తూ క్రేన్స్, జేసిబిలు, గ్యాస్ కటర్స్ సహాయంతో అతి కష్టం మీద సుమారు నాలుగు గంటలపాటు చెమటోడ్చి లారీల నుండి డ్రైవర్ లను వెలికితీసి ప్రాణాలు కాపాడిన కురవి పోలీసులను పలువురు అభినందించారు.ఈ ఘటనతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.రెస్క్యు ఆపరేషన్ అనంతరం కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ హరిబాబు, రమేష్ లు రహదారిపై ట్రాపిక్ అంతరాయం లేకుండా చేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ని సన్మానించిన యువజన కాంగ్రెస్ నేతలు



కమలాపూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం అయిన తౌటం ఝాన్సీ రాణి – రవీందర్ ను మండల యువజన కాంగ్రెస్ నేతలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టకాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందనడానికి మార్కెట్ కమిటీ నియామకమే ఉదాహరణ అని అన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్ పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవ వేడుకలు మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన యశస్విని రెడ్డి



తొర్రూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య )పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు మంత్రి సురేఖనును రామ్ నగర్ లోని వారి నివాసంలో కలిశి.నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని కొండా మంత్రి సురేఖను కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొండా మంత్రి సురేఖతో చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని యశస్విని రెడ్డికి మంత్రి సురేఖ హామీ ఇచ్చారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన యశస్వినిరెడ్డి



తొర్రూర్ నవంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మున్సిపాలిటీ పరిది లోని 06 వార్డులో టియుఎఫ్ఐడిసి అంచనా 1కోటి రూ, నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సంచు సంతోష్, నరేందర్ రెడ్డి, మరియు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## ఏజెన్సీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ టి.కల్పన




కొత్తగూడ నవంబర్ 13 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల విద్యాలయ (బాలికల) విద్యార్థులు గోల్డ్ మెడల్ విభాగంలో గోవాలోని మపుసా ఇండోర్ స్టేడియంలో ఈనెల 10,11 తేదీల్లో జరిగిన కరాటే ఛాంపియన్ షిప్ (ఎఫ్ ఎస్.కె ఏ) ఇంటర్ నేషనల్ వరల్డ్ కప్ టోర్నమెంట్ గోల్డ్ మెడల్ విభాగంలో, భవ్య, ప్రణీత, సిల్వర్ మెడల్ విభాగంలో శ్రీజ భవాని అంజలి అత్యుత్తమ ప్రతిభ కనప రిచారు. అనంతరం ప్రతిభాను కనిపరిచిన విద్యార్థులను ఉద్దేశించి స్కూల్ ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ. ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విజేతలను వారిని ప్రోత్సహించిన కరాటే కోచ్ సుధాను ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి రజిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతుల బాధలు పట్టని ఎమ్మెల్యే:

## రైతుల బాధలు పట్టని ఎమ్మెల్యే

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి



వర్ధన్నపేట.నవంబర్13(మేజర్ న్యూస్ సూర్య):- రైతులు మార్కెట్లలో, ఐకేపీ సెంటర్లలో ధాన్యం ఆరబెట్టుకుంటూ అష్ట కష్టాలు పడుతుంటే ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి బాధలు పట్టించుకోకుండా పార్టీ కార్యక్రమాలు, ప్రమాణస్వీకారోత్సవాల్లో పాల్గొంటూ తిరుగుతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి విమర్శించారు. పేరుకు మాత్రమే ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంభోత్సవం అంటూ ఫొటోలకు ఫోజులిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు తప్ప రైతుల బాధలు చూడకపోవడం చాలా బాధాకరమని మహేందర్ రెడ్డి అన్నారు. గత 15 రోజులుగా మార్కెట్లలో ధాన్యం పోసి వాటిని ఆరబెట్టుకుంటూ రైతన్న అష్ట కష్టాలు పడుతుంటే ఇప్పటివరకు కాంటాలు ప్రారంభించకుండా అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. రైతు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదన్నారు

# పేదల కంటి చూపుగా మానుకోట కేంద్రంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 మానుకోట జిల్లా కేంద్రంలో గల తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు అయినా లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. బుధవారం రోజు పదిమందికి ఉచిత ఆపరేషన్లు చేసి, శుక్లాలను తొలగించి వారికి నూతనంగా కంటిలో అద్దాలను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్ మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడంలో వచ్చే ఆనందం నాకు ఎక్కడ లభించలేదు అని సంతోషం వ్యక్తం చేశారు. మానుకోట జిల్లా కాకుండా ఏ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అయినా ఉచితంగా ఆపరేషన్లు చేసి పంపించడమే మా హాస్పిటల్ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ అయిన రోగుల సహాయకులు మాట్లాడుతూ పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అనంతరం ఆపరేషన్ అయినా రోగులకు, వారికి సహాయకులుగా వచ్చిన వారికి న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు.



ఈ ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వాంకుడు రమేష్ పవర్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వాంకుడోత్ వెన్నెల, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## రెడ్ క్రాస్,మెడికేర్ యూనిట్ అద్వర్యం వృద్దులకు ఉచిత ఆరోగ్య శిబిరం



### వందకు పైగా వృద్ధులకు ఉచిత పరీక్షలు మందుల పంపిణీ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి వెల్లడి

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రం లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఉచిత వైద్య సేవలు అందించటం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి, షుగర్ ,రక్త పరీక్షలు నిర్వహించి 102 మందికి ఉచితంగా మందులు పంపిణి



చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డా. జె కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, శ్రీకాంత్, నర్సింహా చారి, పోశాలు, సుమంత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం (టిఏ ఓ)మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా జక్కుల ఉదయ్ కుమార్.



కొత్తగూడ నవంబర్ 13 (మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన టిఏఓ కార్య వర్గ సమావేశంలో, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం టిఏఓ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులుగా జక్కుల ఉదయ్ కుమార్ ను (కొత్తగూడ మండల వ్యవసాయ అధికారిని) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీని సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్ రవీందర్ రెడ్డి కుమార్ యాదవ్ లు ప్రకటించారు.

# అధిక సాంద్రత పత్తి సాగును అవలంభించాలి



## మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎస్.మాలతి

కురవి నవంబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య):పత్తి రైతులు అధిక సాంద్రత పద్ధతి సాగును అవలంభించాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్ది నేటర్ ఎస్ .మాలతిఅన్నారు. బుధవారం ప్రొపెసర్ జయశంకర్ విశ్వవిధ్యాలయం కృషి విజ్ఞానకేంద్రం వారి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రములో మేక వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో అధిక సాంధ్రత పత్తి సాగు దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సంధర్బంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మాలతి మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పత్తి సాగును అవలంభించడం ద్వారా డిసెంబర్ లోగా పంట కాలం పూర్తవుతుందని ,తధ్వార గులాబి రంగు పురుగులు, తదితర తెగుళ్ళను ఆశించకుండా ఉంటుందని అన్నారు.ఈ పద్దతి లో ఎకరానికి ఇరవై వేల మొక్కలుఉండి 12,నుండి 13క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అన్నారు.పంట అనంతరం ,బొబ్బెర,పెసర,మినుము మొక్కజొన్న సాగుచేయడం ద్వారా రైతులు అధిక రాబడి సాధించవచ్చునని అన్నారు.అనంతరం షెడ్డర్ ద్వారా పత్తి పంటను కలిపి దున్నడం సూచించారు.కార్యక్రమంలో కురవి మండల వ్యవసాయాధికారి ఎన్ నరసింహారావు,హార్టికల్చర్ అధికారి శాంతి ప్రియ,కెవికె శాస్త్రవేత్తలు,ఎన్ కిషోర్ కుమార్, క్రాంతికుమార్,వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు



## గ్రేటర్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే 57వ డివిజన్ లో పూర్తయిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన



వరంగల్, నవంబర్ 13 ,సూర్య న్యూస్,అభివృద్ధిపనులలో నాణ్యత ఉంటేనే బిల్లులచెల్లింపు జరుగుతోం దని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తా నాజీ వాఖేడే పేర్కొన్నారు. బుధవారం బల్దియాఆధ్వర్యంలో 57వ డివిజన్ లో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా 57వ డివిజ న్లోని గాంధీనగర్ ఎం ప్రాంతంలో నిర్మించిన అంతర్గతరోడ్లు, డ్రైన్ల నాణ్యత, రోడ్ వెడల్పు, లోతు పరిశీలించారు. ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపంఉంటేబిల్లులలో కోతలు విధిస్తామని తెలిపారు. కమిషనర్ వెంట ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఇంచార్జి ఈఈ సంతోష్ బాబు,డిఈ లు, ఏఈ లు తదితరులుఉన్నారు.

# రైతు కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్

## మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మనసున్న మహారాజు

## కేసిఆర్ మాట ఇస్తే తప్పడు

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసింది

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు పండించిన పంటకు సాగునీరు అందక నష్టపోయిన పంటలను పరిశీలించడానికి సందర్శించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా పంటలను పరిశీలిస్తుండగా మహిళా రైతు ఆంగోతు సత్తమ్మ 5 బోర్లు వేసి పంట నష్టం పోయి బిడ్డ పెళ్లి పెట్టుకొన్ని అప్పులపాలు అయ్యామని తన గోడును మాజీ సీఎం కేసిఆర్ కు వెళ్ళబోసుకోగా నాడు కేసిఆర్ తన వంతు సహాయంగా 5 లక్షలు ఇస్తానని మాట ఇచ్చారు. అయితే కేసిఆర్ పంపించిన 5 లక్షల రూపాయల చెక్కును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండల పార్టీ నాయకులతో కలిసి మహిళా రైతు ఆంగోతు సత్తమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇస్తే తప్పని మహానుభావుడు మనసున్న మహారాజు కేసిఆర్ ఏదైనా అనుకుంటే అనుకున్న పని కచ్చితంగా చేసి తీరుతాడని పార్టీ కార్యకర్తలు అధైర్య పడద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని, ఇకనైనా ప్రజలు మేల్కొని తెలుసుకోవాలని, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ పార్టీ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య కూతాటి నరసింహులు గేమా నాయక్ ఇనుముల రంగయ్య రాజన్న నాయక్ విజయ్ కుమార్ రెడ్డి దేవా నాయక్ వంగ అర్జున్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీకటి యాకయ్య రేణుక దంపతుల కూతురు వివాహం మోత్కూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఆ వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపెల్లి రవీందర్ రెడ్డి రాజుల రమేష్ పులిగిల్ల వెంకన్న దూద్దుల సత్తయ్య విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ చింత నిఖిల్ జనగామ జిల్లా సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ యూత్ కాంగ్రెస్ మాసంపెల్లి సాత్విక్ పటేల్ పటేల్ పార్టీ నాయకులు తదితరులు.

## వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన సభ్యులకు ప్రత్యేక అభినందనలు

### - కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):బుధవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహొత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన నరకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేష్, పులిగిల్ల వెంకన్న, దౌపాటి నరసింహ, దౌపాటి రవి, తోటకూరి వెంకన్న, మాసంపల్లి సాత్విక్, పులిగిల్ల అఖిల్, తోటకూరి సంతోష్, కొంగరి ఉమేష్, చింత నిఖిల్, తదితరులు ఉన్నారు.

## వర్ధన్నపేట మైనారిటీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



వర్దన్నపేట,13నవంబర్(మేజర్ న్యూస్ సూర్య)వర్దన్నపేట పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టీ రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా వంటగదిలోని వంటలను, నిల్వ ఉన్న సరుకులను పరిశీలించారు.తదనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రిన్సిపాల్ వస్కుల రాజు పాఠశాలలో ఉన్న సౌకర్యాలను, వివరించారు.వీరితో సూపరిండెంట్ విజయపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యని సన్మానించిన జక్కి శ్రీకాంత్



వర్దన్నపేట.నవంబర్13(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్యని మరియు డైరెక్టర్ లు నియమితులైన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి ని వద్దన్నపేట టౌన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ రావు ని సన్మానించిన జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజార్ల మహేష్, ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎస్సీ సెల్ వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగిఉండాలి




### సిఎఫ్ఎల్ మండలకౌన్సిలర్ వత్తిపాక దివ్య

వేలేరు :నవంబర్ 13 సూర్య న్యూస్ నేటి సమాజంలో అధ్యాధునిక సాంకేతికత ఎంతోశరవేగంగా అభివృద్ధి చెందడం వలన లాభాలు ఎన్ని ఉన్నాయో నష్టాలు కూడా అంతే శరవేగంగా జరుగుతుండడం వలన ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగిఉండాలని సిఎఫ్ఎల్ వేలేరు మండలకౌన్సిలర్ వత్తిపాక దివ్య అన్నారు. బుధవారం వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలోని మహిళాభవనంలో గ్రామమహిళాసంఘం సభ్యుల ఆద్వర్యంలో జరిగిన ఆర్థికఅక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంధర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన (సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్) ప్రధానమంత్రి ప్రమాద భీమానురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి సురక్ష భీమాయోజన, అటల్ పెన్షన్పైన మహిళలకు అవగాహన కల్పిస్తూ ఈపాలసీ ఈపాలసీల కాలవ్యవధి ఎంత ఏవిధంగా కట్టుకోవాలి, వీటివలన కలిగే ఉపయోగాలు వివరిస్తూ బ్యాంక్లు ఏవిధమైన సేవలు అందిస్తాయి బ్యాంక్ ద్వారా ఏవిధమైన పథకాలు లబ్ది పొందుతారో వివరిస్తూ నేడు అధ్యధికంగా సైబర్ క్రైమ్మోసాలకు గురై లక్షలాది రైపాయలు పోగొట్టుకోవడమేకాకుండా ఇలాంటి సైబర్ క్రైమ్ మోసగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మీమోబైల్ ఫోన్లకు అపరిచిత లింకులు వస్తే వాటిపై క్లిక్ చేయకూడదని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో సిఎఫ్ఎల్ మండలకౌన్సిలర్ పత్తిపాక దివ్య, గ్రామపంచాయితీ కార్యదర్శి రవిందర్,విఒఎ ఇరుగు చంద్రమౌళి, కారోబార్ కోళ సతీష్, పిఎఫ్ఎల్ ఏరియా కోఆర్డినేటర్ వత్తిపాక ప్రతీవ్ మహిళాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు




వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 13మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్భా గాంధీ బాలికలవిద్యాలయం జవహర్ నగర్లో బాలల దినోత్సవంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్ పర్సన్ న్యాయ సేవాధికార సంస్థ ఎస్. వి. పి. సూర్య చంద్రకళ పాల్గొని మాట్లాడుతు. జాతీయ మరియు రాష్ట్ర సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని ముందస్తుగా విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని,విద్యార్థులు మంచి ఆలోచనలతో దృఢ సంకల్పం తో ఉండాలని, చదువు ఎంత కష్టం అయిన దాని తరవాత వచ్చే ఫలితాలు అంత బావుంటాయి అని చదువు కోవడం వల్ల మాత్రమే మంచి భవిషత్తు ఉంటుందని(గుడ్ టచ్ బాడ్ టచ్) గురించి, ప్రాథమిక హక్కుల గురించి జెనరల్ నాలెడ్జ్ మీద అవగాహనా పెంచుకోవాలని రోజు న్యూస్ పేపర్ చదివే అలవాట్లు ఏర్పార్చు కోవాలని విద్యార్థులకు అవగహన కల్పిచారు.ఈ సందర్బంగా ఉచిత న్యాయం గురించి, హెల్ప్ లైన్ నెంబర్ (15100)మొదలగు విషయాలు చెప్పడం జరిగింది. అనంతరం హాస్టల్ లో భోజన వసతుల గురించి, మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ సిబ్బందితో అన్నారు .ఈ కార్యక్రమంలో టి. కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు, జే. సౌఖ్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, జెనరల్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, న్యాయ వాదులు బి. చంద్రయ్య, మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్, వెంకటాపూర్ ఎస్. ఐ. జక్కుల సతీష్, టీచర్స్ శారదా, శ్రీవాణి, సుజాత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నందిని అండర్-14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



వర్దన్నపేట13నవంబర్(మేజర్ న్యూస్ సూర్య)రాష్ట్రస్థాయి వాలీ బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠ శాల విద్యార్థిని మంద నందిని ఎంపికైంది.పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి బాలకిష న్, వ్యాయామ ఉపాధ్యాయులు జె రఘువీర్ మాట్లాడుతూ నవంబ ర్ 12,13 తేదీలలో వరంగల్ లోని ఓ సిటీ క్రీడా ప్రాంగణం లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల అండర్-14 వాలీబాల్ ఎంపిక క్రీడా పోటీల్లో వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మంద నందిని (9వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని మంద నందిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కిషన్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి సునీత,ఉపాధ్యాయులు కె వేణు కుమార్,బి మాధురి,ఆర్ వెంకటస్వామి,పి నాగరాజు,వి శివకుమార్,జె రఘువీర్,వెంకటేశ్వర్లు, కె ప్రభాకర్,భూక్య హరిలాల్,గ్రామస్తులు పూర్వ విద్యార్థులు,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు సదానందం అభినందించారు.

## కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయం

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల నవంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో కాళోజీ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. తన సిరాచుక్కతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన ప్రజాకవి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది' అంటూ యువతలో స్ఫూర్తి నింపిన అక్షర తపస్వి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ పార్టీ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య కూతాటి నరసింహులు గేమా నాయక్ ఇనుముల రంగయ్య అనంతోజు కృష్ణమూర్తి రాజన్న నాయక్ విజయ్ కుమార్ రెడ్డి మడికొండ ఎల్లయ్య వంగ అర్జున్ యాకు నాయక్ క్రాంతి బీఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.